ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

- తక్కువ ఓటర్లు కావడంతో నెమ్మదిగా ఓటింగ్
- ఓటర్ల కంటే అధికారులు, వైద్యసిబ్బంది, పోలీసులే ఎక్కువమంది
- పోలింగ్‌ను పర్యవేక్షించిన ఉన్నతాధికారులు







సుజాతనగర్, జూలూరుపాడు, ఇల్లెందు, టేకులపల్లి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసిన అనంతరం వేలికి సిరా చూపుతున్న ఉపాధ్యాయులు



టేకులపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళా టీచర్లు



పాల్వంచ: పోలింగ్ కేంద్రం వద్ద...



ఇల్లెందు: స్లిప్‌లు అందజేస్తున్న ఉపాధ్యాయులు



పోలింగ్ స్టేషన్ వద్ద పోలీసు బందోబస్తు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలో గురువారం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పట్టణ పరిధిలోని పోస్టాఫీసు సెంటర్‌లోని సింగరేణి హైస్కూల్, చుంచుపల్లి మండలంలోని బాబూక్యాంపు స్కూల్, లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల్లో మూడు పోలింగ్ కేంద్రాలలో ఉపాధ్యాయులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైనప్పటికి ప్రతి కేంద్రంలో కూడా వందలోపే ఓటర్ల సంఖ్య ఉండడం వలన నెమ్మదిగా ఓటింగ్ జరిగింది. ఉదయం 10 గంటల తరువాతే ఓటర్లు కేంద్రాలకు రావడం ప్రారంభించారు. దీంతో పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు, పరిశీలనకు వచ్చిన అధికారులు, వైద్య సిబ్బంది, ఎన్నికల సిబ్బందే ఎక్కువ సంఖ్యలో కనిపించారు. దీంతో పాటుగా నిబంధనల ప్రకారం అధికారులు కేటాయించిన ప్రదేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల మద్దతుదారులు టెంట్లు ఏర్పాటు చేసుకొని, ఓట్ల క్రమ సంఖ్యను ఓటర్లకు వివరించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా నల్గొండ రిసెప్షన్ సెంటర్‌కు బ్యాలెట్ బాక్స్‌లను తీసుకువెళ్లారు.

సుజాతనగర్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 63 మంది ఓటర్లకు గాను 60 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు.

జూలూరుపాడు: జూలూరుపాడు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం-89లో ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం 8 గంటలకు నుంచే ఓటర్లు ఓటు వేసేందుకు వచ్చారు. పోలింగ్‌ను తహసీల్దార్ కె.స్వాతి బిందు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాన్ని సెక్టార్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఇంటెలిజెన్సీ కొత్తగూడెం సీఐ మస్తాన్‌లు పరిశీలించారు. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 59 మంది కాగా, 55 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఇల్లెందు: ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఇల్లెందులోని గర్ల్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం అయింది. 218 మంది ఓటర్లు ఉండగా 193 మంది 88.5 శాతం ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ టి.వేణుగోపాల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి బూత్‌లో ఏర్పాట్లు, ఓటింగ్ శాతం తెలుసుకున్నారు. అలాగే గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ఓటింగ్ తీరును తహసీల్దార్ కె.రవికుమార్, డీఎస్పీ చంద్రభానును అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఆయా అభ్యర్థుల తరుపున ప్రచారం క్యాంపులు ఏర్పాటు చేసుకుని ప్రచారం నిర్వహించారు.

టేకులపల్లి: టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రశాంతంగా జరిగింది. మండలంలో మొత్తం 117 మంది ఓటు హక్కుని వినియోగించుకోగా 17 మంది ఓటింగ్‌కు రాలేదు. జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. టేకులపల్లి తహసీల్దార్ నాగభవానీ, సీఐ సురేష్, ఎస్ఐ శ్రీకాంత్, ఎంపీఓ జేఎల్ గాంధీ పోలింగ్‌ను పర్యవేక్షించారు. సులానగర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రంలో మౌళిక సదుపాయాలు కల్పించారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో ఓటర్ల అనుమానాలను నివృత్తి చేసేందుకు అభ్యర్థుల తరపున ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేశారు.

పాల్వంచ: ఉపాధ్యాయ, ఉద్యోగ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ గురువారం పాల్వంచలో ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని బొల్లేరుగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహించారు. 247 మంది ఓటర్లకు గాను 210 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ రోహిత్‌రాజు సందర్శించి భద్రతను పరిశీలించారు.



కొత్తగూడెంఅర్బన్: సింగరేణి పాఠశాలలో...



కొత్తగూడెంఅర్బన్: చుంచుపల్లిలో ఓటు వేసేందుకు వచ్చిన ఉపాధ్యాయులు



కొత్తగూడెంఅర్బన్: ఎన్నికల కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు



జూలూరుపాడులో పోలింగ్‌ను పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ స్వాతి బిందు



కొత్తగూడెంఅర్బన్: జాబితా చూసుకుంటున్న ఉపాధ్యాయుడు



టేకులపల్లిలో పోలింగ్ ముగిసిన తరువాత సామగ్రితో ఎన్నికల సిబ్బంది, పోలీసులు



ఇల్లెందు: పోలింగ్ కేంద్రంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తహసీల్దార్ రవికుమార్



కొత్తగూడెంఅర్బన్: ఓటు వేసేందుకు వస్తున్న ఉపాధ్యాయులు

క్లుప్తంగా

మాన్వితకు సన్మానం



మాన్వితను సన్మానిస్తున్న అధికారులు

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 22, 23 తేదీలలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన కోలిండియా అథ్లెటిక్ మీట్‌లో కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కడలి మాన్వితను కార్పొరేట్ ఎస్టేట్స్ మేనేజర్ రాధాకృష్ణ గురువారం ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ.. కోలిండియా అథ్లెటిక్స్ పోటీలు షాట్‌పుట్, డిస్కస్‌త్రో, జావలిన్ త్రోలో మూడు బంగారు పతకాలు సాధించి సింగరేణి కీర్తిని సత్తాచాటడమే కాకుండా కార్పొరేట్ ఏరియాకు వన్నెతెచ్చారన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ మరోవైపు క్రీడలపై ఆసక్తి పెంచుకోవటమే కాకుండా పోటీల్లో రాణించటం అభినందనీయమన్నారు.

తునికాకు ధర పెంచాలి



మాట్లాడుతున్న మధు

ఇల్లెందురూరల్: యాభై ఆకుల తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలని డిమాండ్ చేస్తూ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తునికాకు కూలీలు గురువారం ఎఫ్‌డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎఫ్‌డీఓ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు మాట్లాడుతూ.. ఏజెన్సీలో గిరిజనులకు రెండో పంటగా ఉన్న తునికాకు సేకరణ కోసం టెండర్లు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఆకు సేకరణకు గడువు సమీపిస్తున్నా మోడెం కొట్టించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరరావు, సారంగపాణి, రాసుద్దీన్, సీతారాములు, సారయ్య, నరేష్, ప్రసాద్, మోకాళ్ల రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన



మాట్లాడుతున్న వైద్యాధికారి రమేష్

సుజాతనగర్: క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ రమేష్ అన్నారు. క్షయ వ్యాధిపై స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు వారాల పాటు దగ్గు, జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు క్షయ వ్యాధి లక్షణాలుగా గుర్తించవచ్చన్నారు. ఇలాంటి వారందరినీ గుర్తించి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన తరువాత పూర్తి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. నిర్ధారణ అయిన వారికి చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



సమీక్ష నిర్వహిస్తున్న జీఎం కవితానాయుడు

సింగరేణి(కొత్తగూడెం): మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించాలని జీఎం పర్సనల్ (ఐఆర్‌పీఎం) కవితా నాయుడు వివిధ విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం తన చాంబర్‌లో మహిళా ఉద్యోగులు, కేసీఓఏ క్లబ్ మహిళా, సేవా సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్చి 8న సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించేందుకు సింగరేణి సంస్థ ఏర్పాట్లను, ప్రణాళికలను సిద్ధం చేస్తోందన్నారు. ఇందులో భాగంగా కార్పొరేట్ ఏరియా మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హెడ్డాఫీస్‌లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించాలని, అదేవిధంగా హెచ్‌ఆర్‌డీ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాలన్నారు. అదేవిధంగా మార్చి 10న కేసీఓఏ క్లబ్‌లో మహిళలకు ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జి.రాజేంద్రప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న నాగజ్యోతి

పాల్వంచరూరల్: మహిళలు తమ ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా ప్రాజెక్టు అధికారిణి (వ్యవసాయేతర) నాగజ్యోతి సూచించారు. స్థానిక పట్టణంలోని ఐకేపీ కార్యాలయ సముదాయంలోని కిన్నెర మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం వీఓ, వీఓఏలకు ఆహారం, ఆరోగ్యం, పోషణలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు వ్యవసాయపనులకు వెళ్తూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు ప్రతీనెల రెండు సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఆరోగ్యంపై చర్చించుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. క్యారెట్, మునగ, ఆకుకూరలు, గుడ్లు, పండ్లు వంటివి తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు సుభాష్, రాంబాబు, డీపీఎం రామకాంత, సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

రేపు ప్రజావేదిక

పాల్వంచరూరల్: మండలంలోని 36 గ్రామపంచాయతీలో 2023–2024లో జరిగిన ఉపాధి హామీ పనుల నిర్వహణపై మార్చి 1న స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.విజయభాస్కర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రూ.10.6 కోట్ల విలువ గల 868 పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పనులను 12 గ్రూపులకు చెందిన సామాజిక తనిఖీ బృందాలు ఈనెల 19 నుంచి 28 వరకు తనిఖీలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. తనిఖీల అనంతరం ప్రజావేదిక (ఇన్‌హౌజ్) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఉత్సాహంగా భక్తుల జాగారం



పాట సీడీని ఆవిష్కరిస్తున్న నర్సన్న, ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీవీ నటులు

ఇల్లెందు: మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఇల్లెందు జేకే సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో బుధవారం రాత్రి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులు జాగారం ఉండేందుకు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆటా – పాటా నిర్వహించారు. స్థానికులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో గ్రౌండ్ కిక్కిరిసిపోయింది.

నల్లగొండ గద్దర్ (నర్సన్న) మహాశివరాత్రి మీద ఒక పాట, కోరం కనకయ్య మీద ఒక పాటను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లి తెర నటులు మానస్, నిరుపమ్, మంజుల, పాదిలి శ్యామ్ ఆధ్వర్యంలో డ్యాన్స్, మిమిక్రీ ఉర్రూతలూగించింది. ఈ కార్యక్రమంలో మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పడిదల నవీన్, మండల రాము, డానియేల్, పులి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ స్థాపనకు ఉద్యమించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్ పిలుపునిచ్చారు. ధర్మాపురం గ్రామంలో పీవైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా సాకులతో కాలం గడుపుతోందని విమర్శించారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అశ్లీల సాహిత్యం, సినిమాలు, మద్యపానం, మత్తు పదార్థాలను పాలకులు యువతపై ప్రయోగించి పెడదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సామాజిక స్పృహతో నవసమాజ స్థాపనకు ఉద్యమించాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, రావూరి ఉపేందర్, చింత ఎర్రయ్య, కిన్నెర బుచ్చయ్య, లాలయ్య, బలగాని శ్రీను, సంపత్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించండి..



నిరసన తెలుపుతున్న నాయకులు

పాల్వంచ: పాల్వంచలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఎండీసీని అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని పలు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎన్ఎండీసీ ప్రధాన గేటు ఎదుట కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పే రివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... జనవరిలో సమ్మె నోటీసు ఇచ్చినా ఇంకా యాజమాన్యం స్పందించక పోవడం దారుణం అన్నారు. తక్షణం పే రివిజన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరరావు, బానోతు బాలు నాయక్, ఉపాధ్యక్షులు భద్రం, రత్తయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, లాలేందర్, లక్ష్మణ్, రుక్యా, ఉపేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను నడిపించడమే లక్ష్యం



మాట్లాడుతున్న రాంబాబు

ఇల్లెందు: ఇల్లెందు మార్కెట్‌ను నడిపించటమే తమ పాలకవర్గం లక్ష్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు అన్నారు. గురువారం మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం మిర్చి మార్కెట్‌కు టేకులపల్లి నుంచి అత్యధికంగా మిర్చి తరలిరావడంతో రాష్ట్ర, జిల్లా మార్కెట్ అధికారుల సూచనతో టేకులపల్లిలో మిర్చి కొనుగోలు ప్రారంభించామని తెలిపారు. ఇందులో భాగంగా సిబ్బంది అంతా అక్కడ పని చేయాల్సి వస్తోందని తెలిపారు. ఇల్లెందు మార్కెట్ ఆదాయం సంవత్సరానికి రూ.4.64 కోట్లు కాగా, ఇప్పటి వరకు రూ.4.06 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. గత ఏడాది రూ.3.82 కోట్లు సాధించినట్లు వివరించారు. ఇల్లెందు మార్కెట్‌లో నాలుగు చెక్ పోస్టులు ఉన్నాయని, 57 మంది లైసెన్సుదారులు ఉండగా మరో 15 మందికి లైసెన్సులు జారీకి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. రైతులకు మేలు జరిగేలా చూడటమే తమ లక్ష్యం అని త్వరలో ఇల్లెందులోనూ కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డీఎంఓ సుచిత్ర, సెక్రెటరీ నరేష్‌కుమార్ ఉన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



ఇల్లెందు: ఉమా గణపతి శివాలయంలో..

ఇల్లెందు: మహాశివరాత్రి సందర్భంగా బుధవారం అర్ధరాత్రి పట్టణంలోని గాంధీచౌక్‌లోని శ్రీ ఉమా గణపతి శివాలయం, చెరువు కట్ట శివాలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. తీర్థప్రసాదాల కోసం భక్తులు పోటెత్తారు. గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

ఇల్లెందురూరల్: మహాశివరాత్రి సందర్భంగా పలు ఆలయాల్లో బుధవారం అర్ధరాత్రి శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. రోజంతా ఉపవాస దీక్ష ఆచరించి శివనామస్మరణతో గడిపిన భక్తులు రాత్రివేళ జాగారం చేస్తూ శివపార్వతుల కల్యాణాన్ని తిలకించి తరించారు. మహాశివరాత్రి ప్రత్యేకత, కల్యాణ విశేషాలను పూజారులు భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా గురువారం పలు ఆలయాల్లో ఉత్సవ కమిటీ ప్రతినిధులు భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

టేకులపల్లి: మండలంలో గురువారం తెల్లవారుజామున శివ పార్వతుల కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోడు, కొప్పురాయి, కొండంగుల బోడు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

కొత్తగూడెంటౌన్: మహాశివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో బుధవారం రాత్రి శివపార్వతిల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఓం నమఃశివాయ.. అంటూ తెల్లవార్లు జాగారం చేశారు. దీంతో శివాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం శ్రీవిజయ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం (గణేష్‌టెంపుల్)లో శ్రీదుర్గమల్లేశ్వరస్వామి వారి పాంచాహ్నిక దివ్య కల్యాణ మహోత్సవాన్ని, ఏరియాలోని శ్రీపాండురంగ భజన మందిరంలో వేదపండితుల సమక్షంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని శ్రీశారద కుటీర్ ఆశ్రమంలో శివుడి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. రైటర్‌బస్తీలోని శ్రీమాతాశక్తి పంచాయతన క్షేత్రం, బూడిదగడ్డబస్తీలోని శివాలయం, రామవరంలోని శివాలయంలోనూ, పాత కొత్తగూడెం, విద్యానగర్‌కాలనీ, రుద్రంపూర్, లక్ష్మీదేవిపల్లి, హనుమాన్‌బస్తీలతో పాటు పలు ప్రాంతాల్లో శివపార్వతిల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

జూలూరుపాడు: మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి పాపకొల్లు శ్రీఉమాసోమలింగేశ్వర స్వామి, గాంధీనగర్ శ్రీహిమచంద్రశేఖర, భేతాళపాడు శ్రీ సోమన్న స్వామి, కాకర్ల శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పాల్వంచ: మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల్లో అన్నదానం నిర్వహించారు. బుధవారం రాత్రి శివపార్వతి కల్యాణం జరిపారు. గురువారం పాత పాల్వంచలోని ఆత్మలింగేశ్వర స్వామి ఆలయం, బొల్లేరుగూడెంలోని శ్రీ లలిత కామేశ్వర స్వామి ఆలయంలో, దమ్మపేట రోడ్డులోని శ్రీనివాస కాలనీలోని శివాలయంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలోని శివాలయంలో అన్నదానం నిర్వహించారు.



టేకులపల్లి: కొప్పురాయి ఆలయంలో కల్యాణం జరిపిస్తున్న ఎమ్మెల్యే దంపతులు



జూలూరుపాడు: పాపకొల్లు శివాలయంలో..



ఇల్లెందు: శివపార్వతుల కల్యాణం



ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో..



కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని శారద కుటీర్ ఆశ్రమంలో...



జూలూరుపాడు: కాకర్లలో..